క్లుప్తంగా

ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు


పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

ఏర్పేడు: మండలంలోని ఎండీపుత్తూరులో రాస్, తిరుపతి టాటాట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు జరిగాయి. ఎండీపుత్తూరు, బీసీ, ఎస్సీ, ఎస్టీ కాలనీల నుంచి వచ్చిన 150 మందికి గర్భముఖ, రొమ్ము, నోటి క్యాన్సర్, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. 30 నుంచి 60 ఏళ్ల మధ్య ఉన్న మహిళలు ప్రతి 6 నెలలకు ఒకసారి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మోహనప్రియ, రాస్ మహిళా భారతి ప్రాజెక్ట్ అధికారి బాలాజీరెడ్డి, డాక్టర్లు వెంకయ్య బాబు, రెడ్డికుమారి, ఫీల్డ్ అధికారి వెంకట్‌కుమార్, ఎంఎస్ కో–ఆర్డినేటర్ మునిపార్థసారథి, రేవతి, తిరుపాల్, టాటా ట్రస్ట్ ప్రోగ్రాం జిల్లా మేనేజర్ హేమంత్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు బియ్యపు శ్రీవాణిరెడ్డి పర్యటన

శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి తొట్టంబేడు మండలంలో మంగళవారం పర్యటించనున్నట్లు పార్టీ కార్యాలయం తెలిపింది. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మధ్యాహ్నం 3 గంటలకు తొట్టంబేడు మండలం కంచనపల్లి, హరిజనవాడ, ఎస్టీకాలనీలో ప్రచారం చేస్తారన్నారు.

మళ్లీ జగనన్నే రావాలి..


ఎన్నికల ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు

నాగలాపురం: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీకి ప్రజలు పట్టం కట్టేలా చూడాలని నాయకులు పిలుపునిచ్చారు. మండలంలోని కృష్ణాపురం సచివాలయంలో సోమవారం జెడ్పీటీసీ సభ్యుడు మహేష్ రెడ్డి, సర్పంచ్ చిన్నదొరై సుధా, మండల జేసీఎస్ కన్వీనర్ మోహన్ మొదలియార్, ఎంపీపీ సింధు ఆధ్వర్యంలో మేము సిద్ధం..మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. బూత్ కన్వీనర్లతో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్, తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తిని గెలిపించడానికి ఫ్యాను గుర్తుపై ఓట్లు వేయాలని ప్రజలను కోరారు. కృష్ణాపురం సర్పంచ్ మహేంద్రన్, నాయకులు కులశేఖర్, దేశప్పన్, ఉదయ్ కుమార్, ధనరాజ్, హరిబాబు, దేశన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి


కవాతు నిర్వహిస్తున్న కేంద్ర సాయుధ బలగాలు

వరదయ్యపాళెం: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని శ్రీసిటీ డీఎస్పీ పైడేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.. సోమవారం శ్రీసిటీ పరిధిలోని చిలమత్తూరు, కొల్లడం, ఇరుగుళం గ్రామాల్లో బీఎస్ఎఫ్ బలగాలతో కవాతు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు హెచ్చరికగా కేంద్ర బలగాలు, పోలీసులు సంయుక్తంగా కవాతు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐలు గౌస్‌పీర్, శ్రీకాంత్,సిబ్బంది పాల్గొన్నారు.

పాలకమండలి సభ్యులకు సన్మానం


రాముగుప్త, సుబ్బారావును సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో పాలక మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులుగా పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ప్రత్యేక స్థానం కల్పించారు. ఈ నేపథ్యంలో రాముగుప్తా, జూలుగంటి సుబ్బారావును ఆర్యవైశ్యులు సోమవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జూలుగంటి మురళిమోహన్‌గుప్తా, భార్గవమూర్తి, గుర్రప్పశెట్టి తదితరులు ఉన్నారు.

నేడు 'ఆరోగ్య సురక్ష శిబిరం'

సత్యవేడు: స్థానిక మూడవ సచివాలయ పరిధిలోని ఆరోగ్య సురక్ష–2 వైద్య శిబిరాన్ని మంగళవారం స్థానిక పల్లాపు వీధిలోని ఎంపీపీ స్కూల్ ఆవరణలో నిర్వహించనున్నట్టు డాక్టర్ గుణశేఖర్ తెలిపారు. స్థానికులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అధికారంలోకి తేవడానికి 'సిద్ధం'

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్
- శుక్రవారం నుంచి మంత్రి పెద్దిరెడ్డి పర్యటన


పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడుతున్న రాజేష్

నారాయణవనం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో వైఎస్సార్ సీపీని అధికారంలోకి తేవడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని ఆ పార్టీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని సచివాలయాల వారీగా నాయకులు, ప్రజాప్రతినిధులతో ఆయన సమీక్షించారు. ఎన్నికల నగారా మోగడంతో ఏడు మండలాలలో పార్టీ శ్రేణులతో శుక్రవారం నిర్వహించే సమావేశాలలో మంత్రి పెద్దిరెడ్డి పాల్గొంటారని ఆయన చెప్పారు. ఎన్నికల్లో సత్యవేడు నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీకి అత్యధిక మెజార్టీ సాధించడమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు ముందుకు వెళ్తున్నారని, ఈ తరుణంలో మరింత ఉత్తేజం నింపడానికికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో ఏడు మండలాలలో శుక్రవారం సమావేశాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మ్యానిఫెస్టోలో హామీలను 99 శాతం అమలు చేసిన ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీ మాత్రమేనని, జగనన్న పాలనలో చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ఇంటింటా చాటిచెప్పి ఫ్యాను గుర్తుకు ఓటు వేయించే బాధ్యతను కార్యకర్తలు సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు. తొలుత ఆయన అనారోగ్యంతో బాధపడుతున్న నారాయణవనం సర్పంచ్ శారదాగణేషన్ రెండో కుమారుడు పెద్దదొరైని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

మంత్రి పెద్దిరెడ్డి పర్యటన ఇలా..

శుక్రవారం ఉదయం 9 గంటలకు నారాయణవనం, ఆ తర్వాత గంట వ్యవధిలో కేవీబీ పురం, పిచ్చాటూరు, నాగలాపురం, సత్యవేడు, వరదయ్యపాళ్యం, సాయంత్రం బీఎన్ కండ్రిగలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పార్టీ శ్రేణుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఎన్నికల ప్రచార శంఖారావం పూరిస్తారని రాజేష్ చెప్పారు.

ఒంటరిగా వచ్చారు.. ఒంటరిగా వెళ్లారు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఒంటరిగా వచ్చి పదవులు అనుభవించి.. ఇప్పుడు ఒంటరిగానే పచ్చ పార్టీకి జంప్ అయిన వారి వల్ల తమ పార్టీకేమీ నష్టం వాటిల్లదని ఆదిమూలం గురించి నూకతోటి రాజేష్ వ్యాఖ్యానించారు. పార్టీ సమన్వయకర్తగా మండలంలో జరిగే అన్ని కార్యక్రమాలలో అందరికీ ప్రాధాన్యత ఇచ్చి కలుపుకుపోయామన్నారు. ఏకాంబరం, శివకుమార్‌లతో టచ్‌లో ఉన్నామని, ఏకాంబరం కుటుంబ ఆస్తులను కాపాడుకోవడానికి, శివకుమార్ తన వ్యాపారానికి అండ కోసం మండల పరిషత్ ఎన్నికల్లో ఒంటరిగా వైఎస్సార్ సీపీలోకి వచ్చి, ఇప్పుడు ఏకాకులుగా టీడీపీలోకి జంప్ అయ్యారని చెప్పారు. జంప్ జిలానీలకు ప్రజలే బుద్ధి చెబుతారని, కార్యకర్తలు, నాయకులు జగనన్నపై అభిమానంతో సైనికులుగా పనిచేస్తారని ఆయన అన్నారు. కార్యక్రమాలలో పార్టీ మండల కన్వీనర్ సారకాయలు, ఎంపీపీ దివాకర్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ ఊరప్ప, కోన చైర్మన్ సుబ్రమణ్యం, నాయకులు అన్నాదొరై, సాయిరవి, గురుస్వామి, పళణిరెడ్డి, నాగూరు, మహేష్, బాలాజీరెడ్డి, మురళి, రవి, ధర్మలింగం, సుబ్రమణ్యంరెడ్డి, హేమచంద్రారెడ్డి, ఏలుమలై, ఆర్ముగం, అయ్యప్ప, గుణశేఖర్, తిరువేంగడం, మణిరెడ్డి, మనోహర్, సారకాయలు, మోహన్, అయ్యప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

అందుబాటులో ఉన్నాం.. ఆశీర్వదించండి


జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిన యువతకు కండువాలు వేస్తున్న బియ్యపు శ్రీవాణిరెడ్డి

- ఎన్నికల ప్రచారంలో బియ్యపు శ్రీవాణిరెడ్డి

రేణిగుంట: నాలుగున్నరేళ్ల పాలనలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి తెలిపారు. తొట్టంబేడు మండలం బోనుపల్లి, దళితవాడ, తుమ్మలగుంట, తుమ్మల గుంట ఎస్టీ కాలనీ, అంజారిపాళెం, ఎర్రమిట్ట గ్రామాలలో ఆమె సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత ఆమెకు మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం వాసునాయుడు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఇంటింటికీ వెళ్లి 30ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని శ్రీకాళహస్తిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ అండగా నిలిచి మరోమారు జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటే పేదల సంక్షేమం మరింత కొనసాగుతుందని తెలిపారు.

జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలోకి..

బోనుపల్లి గ్రామానికి చెందిన జనసేన యువకులు మురళి, రాజ, దాము, లీలామోహన్ తదితరులు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి బియ్యపు శ్రీవాణిరెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మలమ్మ, కోవి చంద్రయ్యనాయుడు, సర్పంచ్ సిద్ధయ్య, ఎంపీటీసీ రవీంద్రనాయుడు, వీరయ్య, దామునాయుడు, రమేష్‌బాబు, ఎల్లయ్య, ఈశ్వరయ్య, గంగయ్యయాదవ్, మణి, జనార్దన్, హరి యాదవ్, మునయ్య, మహేష్‌యాదవ్, ప్రభాకర్‌నాయుడు, పట్టాభి, పీఏసీఎస్ చైర్మన్ మణినాయుడు, మధురెడ్డి, గోపాల్ ఆచారి, సతీష్, నాగరాజు, చంద్ర, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి సభకు స్థల పరిశీలన


స్థల పరిశీలన చేస్తున్న సింగిల్ విండో చైర్మన్ హరిశ్చంద్రా రెడ్డి, పార్టీ నాయకులు

పిచ్చాటూరు: ఈ నెల 22న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి పిచ్చాటూరులో పర్యటించనున్నారు. ఇందుకు సంబంధించి సభ ఏర్పాట్లకు సింగిల్ విండో చైర్మన్ కేటీ హరిశ్చంద్రా రెడ్డి సోమవారం సాయంత్రం స్థానిక పిడబ్ల్యూడీ గ్రౌండ్‌ను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, శుక్రవారం ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేయనున్న సభకు సంబంధించి ఇక్కడ ఏర్పాట్లను రెండు రోజుల్లో పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కేజీ రోస్ రెడ్డి, భూపతి, ఎస్సీ సెల్ మండల పార్టీ అధ్యక్షులు గోవిందన్, ఎంపీటీసీ సభ్యులు వేలు, వైఎస్ఆర్ టీయూసీ మండల అధ్యక్షులు మునిరాజు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాండియన్, నాయకులు దేవరాజు రెడ్డి, మణి, ఏసు పాల్గొన్నారు.

కమ్యూనిటీ కార్యక్రమాలకు ఉపయోగించాలి


వినతిపత్రం ఇస్తున్న పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో గల ప్రాంగణాన్ని కమ్యూనిటీ కార్యక్రమాల నిర్వహణ కోసం క్రిస్టియన్లు వాడుకోవాలని అధికారులు తేల్చి చెప్పారు. ఈ స్థలం కొద్దిమంది కబ్జాదారుల వల్ల ఆక్రమణకు గురవుతున్న కారణంగా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఇటీవల తిరుపతి కలెక్టర్ లక్ష్మీశను కలిసి విన్నవించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో కమ్యూనిటీ ప్రాంగణ స్థలంపై విచారించాలని ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ క్షేత్రస్థాయిలో పర్యటించి, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ సహకారంతో ఇది శ్రీకాళహస్తి పట్టణంలోని క్రైస్తవులు కమ్యూనిటీ కార్యక్రమాల కోసమే ఉపయోగించాలని తెలిపారు.

ఘనంగా మోహన్‌బాబు జన్మదిన వేడుకలు


రేణిగుంట అభయక్షేత్రంలో కేక్ కట్ చేస్తున్న మంచు మనోజ్, మౌనిక దంపతులు

రేణిగుంట: సినీనటుడు మంచు మోహన్‌బాబు జన్మదిన వేడుకలు సోమవారం రేణిగుంట అభయక్షేత్రంలో ఆయన కుమారుడు సినీ హీరో మంచు మనోజ్, మౌనిక దంపతులు ఘనంగా జరుపుకున్నారు. మోహన్‌బాబు ముందస్తు జన్మదిన సంబరాల్లో భాగంగా వారు అభయక్షేత్రంలో ఉన్న దివ్యాంగుల మధ్య కేక్ కట్ చేసి వారికి తినిపించారు. అనంతరం అభయక్షేత్రంలో ఆశ్రయం పొందుతున్న వారికి అన్నదానం చేశారు. విధివంచితులైన వీరిని రక్త సంబంధీకులే వదిలేస్తే, అభయక్షేత్రం నిర్వాహకురాలు తస్లీమ్ అక్కున చేర్చుకుని ఆశ్రయమిచ్చి, ఆలనాపాలన చూసుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. సినీనటుడు మోహన్‌బాబుకు దివ్యాంగులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పటిష్టంగా ఎన్నికల విధులు

సత్యవేడు: కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ఖరారు చేయడంతో నిఘా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఏఈఆర్ఓ రామాంజనేయులు కోరారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్, వీడియో టీం, జిల్లా కంప్లైంట్ మానిటరింగ్ సెల్ అధికారులకు అవగాహన కల్పించారు. చెక్‌పోస్టుల వద్ద మద్యం, నగదు స్వాధీనం చేసుకున్న పక్షంలో సమగ్ర నివేదికలు సమర్పించాలన్నారు. సీజ్ చేసిన వాటికి పంచనామా చేసి తహసీల్దారుకు, ఆర్ఓ, ఏఈఓకు నివేదిక నకలు అందజేయాలన్నారు. రాజకీయ నాయకులు, పార్టీ పేపర్లు, టీవీలలో ఇచ్చే ప్రకటన వివరాలు సేకరించి పేపర్ అయితే కటింగ్, వీడియో క్లిప్పింగ్ సేకరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమం కావాలంటే జగనన్నే సీఎం కావాలి


రేణిగుంట: ఎస్ఎన్ పురంలో సిపాయి భరోసా పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం

రేణిగుంట: నవరత్న పథకాలు రూపంలో పేదలకు నేరుగా అందిస్తున్న సంక్షేమ ఫలాలు కొనసాగాలంటే 2024 ఎన్నికల్లో జగనన్నే మళ్లీ రావాలని ఎమ్మెల్సీ సభ్యుడు డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. రేణిగుంట మండలం తూకివాకం పంచాయతీ ఎస్ఎన్ పురంలో ఇటీవల మృతి చెందిన బి.చంద్రన్, సుశీలమ్మ కుటుంబసభ్యులకు ఆయన సోమవారం సిపాయి భరోసా పంపిణీ చేశారు. తొలుత వారి చిత్రపటాలకు నివాళులు అర్పించి, అనంతరం 40 రకాల నిత్యావసర సరుకులతో కూడిన కిట్‌కు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోను భగవద్గీతగా, ఖురాన్‌గా, బైబిల్‌గా భావించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను పేదలకు అందించారన్నారు. నవరత్నాల పథకాలను అమలు చేస్తూ రూ.2.5 లక్షల కోట్లు నగదు నేరుగా పేదల ఖాతాల్లోకి జమ చేశారని అన్నారు. సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ఆనందరావు, పళని, జయమ్మ, శరవణ అజయ్, శశికుమార్, అశోక్, స్టీఫెన్, జ్ఞానరత్నం, డాక్టర్ బాబు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు



బుచ్చినాయుడుకండ్రిగ: పరీక్ష రాసేందుకు విచ్చేసిన విద్యార్థులు, రేణిగుంట: పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ

వరదయ్యపాళెం: వరదయ్యపాళెంలో సోమవారం పదో తరగతి పరీక్షలు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. వరదయ్యపాళెం హైస్కూల్, ఇందిరానగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో 436కి గాను 418 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ సరస్వతి తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్‌గా నియమితులైన కేవీబీ పురం ఎంఈఓ లక్ష్మీపతి ఈ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎస్ఐ ప్రతాప్ తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

322 మంది విద్యార్థులు హాజరు

పిచ్చాటూరు: మండలంలోని రెండు పరీక్ష కేంద్రాల్లో 5 ప్రభుత్వ, 4 ప్రైవేటు స్కూళ్లకు చెందిన 349 మందికి గానూ 322 మంది మాత్రమే హాజరయ్యారని పరీక్షల చీఫ్ తెలిపారు.

నాగలాపురంలో..

నాగలాపురం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బీరకుప్పం జెడ్పీ హైస్కూలులో టెన్త్ పరీక్షలకు 368 మంది విద్యార్థులు హాజరయ్యారని ఎంఈఓ బాపయ్య తెలిపారు.

31మంది గైర్హాజరు

బుచ్చినాయుడుకండ్రిగ: స్థానిక జెడ్పీ హైస్కూల్లో టెన్త్ పరీక్షకు 31 మంది గైర్హాజరయ్యారని చీఫ్‌లు లక్ష్మయ్య, సంబంధంశెట్టి తెలిపారు. ఎస్ఐ వెంకట నరసింహం పోలీసు బందోబస్తు నిర్వహించారు.

సత్యవేడులో ..

సత్యవేడు: పదోతరగతి తొలి రోజు పరీక్షకు 11 మంది గైర్హాజరయ్యారు. బాలికల గురుకుల పాఠశాలలో 212 మందికిగాను 211 మంది, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 195 మందికి గాను 188, బాలుర గురుకుల పాఠశాలలో244 మందికి 241 మంది హాజరయ్యారని అధికారులు తెలిపారు.


వరదయ్యపాళెంలో..

రేణిగుంటలో..

రేణిగుంట: మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. రేణిగుంట బాలుర ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని రేణిగుంట డీఎస్పీ భవ్యకిషోర్ పరిశీలించి పటిష్టమైన బందోబస్తు, 144 సెక్షన్ అమలు అవుతోందా ? అని పరిశీలించారు.

ఏర్పేడులో..

ఏర్పేడు: మండలంలోని పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఎంఈఓ ప్రేమలత చెప్పారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే మన లక్ష్యం


రాజులకండ్రిగలో సంక్షేమ ఫలాల లబ్ధిని వివరిస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి

- బియ్యపు పవిత్రారెడ్డి

ఏర్పేడు: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు జెండాను శ్రీకాళహస్తిలో మరోసారి ఎగరేద్దామని ఆ పార్టీ రేణిగుంట మండల ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మడిబాక పంచాయతీ పరిధిలో మడిబాక, రాజులకండ్రిగ, అరుంధతీవాడ, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సిద్ధం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందినట్లు వివరించారు. సీఎం జగనన్న గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చినట్లు చెప్పారు. మరింత మేలు జరగాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీ, జనసేవ, బీజేపీ పొత్తులతో ఒరిగేదేమీ లేదన్నారు. చంద్రబాబు నాయుడు తన రాజకీయ స్వార్థం కోసం రెండు పార్టీలతో పొత్తులు పెట్టుకున్నారని ఆరోపించారు. నమ్మించి మోసం చేయడం చంద్రబాబు నైజమన్నారు. 2019లో ఎన్నికల్లో బీజేపీతో పోరాడి మళ్లీ ఆ పార్టీతోనే 2024లో పొత్తుపెట్టుకోవడం ఏమిటని విమర్శించారు. అధికారం కోసం టీడీపీ నాయకులు ఎవరితో అయినా పొత్తులు పెట్టుకుంటారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు జమ్మల శ్రీనివాసులు, జనార్దన్‌రెడ్డి, సర్పంచ్‌లు చెంగల్ రాజు, మోహనప్రియ, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, నాయకులు రవి యాదవ్, మణి రాజు, మధుసూదన్ రాజు, లోకనాథరెడ్డి, గోపీ యాదవ్, గుణశేఖర్ నాయుడు, చల్లం రాజు, జనార్దన్ రాజు, గురునాథం, రాంబత్తెయ్య, కమలాకర్‌రెడ్డి, యల్లయ్య, వెంకటరమణ నాయుడు, మునిరత్నం నాయుడు, మల్లికార్జున, కేశవులురెడ్డి, రమేష్, సురేఖ, అయోధ్య, సంతోష్, మురళిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి

శ్రీకాళహస్తి: రాష్ట్రంలో సంక్షేమ పాలన కావాలంటే వైఎస్సార్‌సీపీని ఆదరించి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే కుమార్తె పవిత్రారెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి మండలం చుక్కల నిడిగల్లు పంచాయతీలో ప్రతి గడపకు వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. అభివృద్ధి, సంక్షేమం కావాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా, బియ్యపు మధుసూదన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నాలుగేళ్లుగా కనబడని టీడీపీ నాయకులు ఇప్పుడు ఓట్ల కోసం ప్రజలకు అబద్ధపు హామీలను ఇస్తున్నారని, వారిని నమ్మవద్దని ఆమె తెలిపారు. కార్యక్రమంలో వయ్యాల కృష్ణారెడ్డి, కిరణ్, మధుసూదన్‌రావు, ఎల్లయ్య, వెంకటరమణయ్య, శివరామ్, కృష్ణంరాజు, మహేష్‌కుమార్, శివ, రవి, రాజా, మల్లికార్జున రాజు, గురవయ్య, లీలాశంకర్, పళని, రాజు, భువన, ప్రసాద్, గురవయ్య, మోహన్‌బాబు, ఈశ్వరరెడ్డి, బత్తిరెడ్డి, కేశవరెడ్డి, సుధాకర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, చెంగలరాయులు, రాఘవరెడ్డి, రామచంద్రయ్య, నారాయణ, సురేంద్రయాదవ్, వెంకటేష్‌నాయుడు పాల్గొన్నారు.


ఎన్నికల ప్రచారం చేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి


చుక్కల నిడిగల్లులో పవిత్రారెడ్డి ప్రచారం

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకుందాం


సమావేశంలో మాట్లాడుతున్న మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ విద్యానాథరెడ్డి

బుచ్చినాయుడుకండ్రిగ: సార్వత్రిక ఎన్నికలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పనిచేయాలని మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ అరణి విద్యానాథరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన నీర్పాకోటలో మండల స్థాయి పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆశీస్సులతో వచ్చిన సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్, తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిలగురుమూర్తిల గెలుపుకోసం అందరూ పనిచేయాలన్నారు. మండలంలో 2019 ఎన్నికల్లో సాధించిన మెజారిటీ కన్నా నూకతోటి రాజేష్‌కు ఎక్కువ వచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి, సురుటుపల్లి దేవస్థానం ట్రస్టు సభ్యులు అజయ్‌కుమార్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, నాయకులు ఇమామ్‌బాషా, మునిరాజా, కారణి హరిబాబు, మునస్వామి, పెంచలయ్య, తిరుపాల్, బాబునాయుడు, వెంకటయ్య, తులసి, భాస్కరయ్య, పెంచలయ్య, బాలశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పాటించండి


మాట్లాడుతున్న ఎన్నికల అధికారి మహ్మద్ అలీఖాన్

బుచ్చినాయుడుకండ్రిగ: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని పాటించాలని మండల ఎన్నికల అధికారి, తహసీల్దార్ పఠాన్ మహ్మద్ అలీఖాన్ కోరారు. సోమవారం తన కార్యాలయంలో ఆయన వీఆర్ఓలకు ఎన్నికల కోడ్‌పై అవగాహన కల్పించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండడం మూలాన ప్రభుత్వ భవనాలపై పోస్టర్లను అంటించరాదని, చర్చిలు, దేవాలయాలు, మసీదుల వద్ద బహిరంగ సభలు నిర్వహించకుండా చూడాలని ఆదేశించారు. మండల కేంద్రం, గ్రామాల్లో ఉన్న ఫ్లెక్సీలను పార్టీల నాయకులు తొలగించాలని, లేనిపక్షంలో తమ సిబ్బందితో తొలగిస్తామన్నారు. కార్యక్రమంలో డీటీ చంద్రబాబునాయుడు పాల్గొన్నారు.

నాగలాపురంలో..

నాగలాపురం: సార్వత్రిక ఎన్నికల నియమావళిపై సోమవారం స్థానిక మండల పరిసత్ కార్యాలయంలో ఎంపీడీఓ పీఎంకె బాబు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ డి.నరసింహులు మాట్లాడుతూ ఎన్నికల కోడ్‌ను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ శైలేంద్ర, పంచాయతి కార్యదర్శులు వెంకటేశ్వర్లు, నాగరత్నమ్మ, యుగంధర్, నటరాజ్, మునీశ్వరి, విజయలక్ష్మి, ఏఓ సుబ్బారావు, ఏఈ జైసాయి, 19 పంచాయతీల వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

వైభవంగా పుష్పయాగం



పుష్పయాగంలో శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వర స్వామి, పుష్పయాగాన్ని తిలకిస్తున్న డిప్యూటీ ఈఓ

తొట్టంబేడు (శ్రీకాళహస్తి): తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధంగా ఉన్న శ్రీకాళహస్తి మండలం తొండమాన్‌పురంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో సోమవారం స్వామి, అమ్మవార్లకు పుష్పయాగం నిర్వహించారు. ముందుగా వివిధ రకాల పుష్పాలను గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా ఆలయానికి తీసుకొచ్చారు. పుష్పపాన్పుపై స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లను చేర్చి అర్చకులు పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు పుష్పయాగాన్ని తిలకించారు. కార్యక్రమంలో తితిదే డిప్యూటీ ఈఓ దేవేంద్రబాబు, సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఆలయ ఇన్‌స్పెక్టర్ రవి, శ్రీకాళహస్తీశ్వరాలయం పాలకమండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, కందాటి శేఖర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.


పుష్పయాగానికి పుష్పాలను ఊరేగింపుగా తీసుకొస్తున్న గ్రామస్తులు